గోలకొండపత్రిక


ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 — హైద్రాబాదు—దక్కన్. — REGISTERED No. M. 218

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర మార్గశిర బ॥ ౧౩ బుధవారము (౨౧ డిసెంబరు ౧౯౨౭) { సంచిక ౬౨

వెలువడినది ! — త్వరపడుడు !

రెడ్డికుల నిర్ణయచంద్రిక



రెడ్లు క్షత్రియులని సప్రమాణముగా నిరూపించు నుత్తమ గ్రంథము. అనేక పండితులు సదభిప్రాయమిచ్చియున్నారు. ప్రతి రెడ్డియేకాక ప్రతియాంధ్రుడును చారిత్రిక దృష్టితో చదువదగిన గ్రంథము.

౧౫౦ పుటలు ... ఉత్తమ కాగితములపై ముద్రింపబడినది.
రెండు పటములు ... ఆర్టు కాగితములపై ముద్రింపబడినవి.

బ్ర॥ మహాముని కావ్యకంఠగణపతిశాస్త్రిగారు

౧౬ పుటల యుపోద్ఘాతము వ్రాసియున్నారు

వెల ౧—౮—౦ మాత్రమే

☞ రెడ్లు, హైహయులు, పల్లవులు, రాష్ట్రకూటులు, కాకతీయులు, చోళులు, చాళుక్యులు అందఱు నొకటే యని సప్రమాణముగా నిరూపించు చారిత్రిక గ్రంథము.


దొరకు స్థలము—

మేనేజర్ గోలకొండ పత్రికా కార్యాలయము

త్రూపు బజారు, హైద్రాబాదు దక్కన్

చందాదారులకు మంచిబేరము! — త్వరపడుడు!!

గోలకొండ సంచిక



ఇంక ౫ మాసములకు మా పత్రికయొక్క 3 వ సంవత్సరము ప్రారంభమగును. అప్పుడు ప్రత్యేక సంచిక యొకటి వెలువడును.

౧౦౦ పుటలకు పైగా నుండును. అనేక చిత్ర పటములతో నుండును సుప్రసిద్ధ పండితులు వ్రాయుదురు. వ్యాసములు, శాస్త్రచర్చ, పద్యములు, కథలు, చారిత్రిక పరిశోధన విషయములుండును.

చందాదారులకు ౧౦ అణాలు మాత్రమే.

ఇతరులకు ౨ రూపాయలు.

ప్రకటనలు పంపువారిప్పుడే పంపుడు.

ప్రకటన ఫీజు చాలా చౌక.

వివరములు తెలిసికొన గోరువారు—

మేనేజరు
గోలకొండ పత్రిక
హైద్రాబాదు.

అని వ్రాయుడు.

బహిరంగలేఖకు జవాబు

శ్రీమద్విద్వాంసుల [illegible] కేశ్యాది సమస్త విద్వాంసులకును నమస్కారపూర్వకము [illegible] నాటి బహిరంగ లేఖకు సమాధానము

ఆచార్యవర్యులారా! నేను ఇదివరలో [illegible] లేఖలకు [illegible] ప్రకృతము బహిరంగ లేఖగా [illegible] యీ మార్గశిర బహుళ ద్వితీయా శనివారమున, షష్ఠి బుధవారమున గోలకొండ పత్రికలో వ్యాసము [illegible] చూచితిని. [illegible] గ్రంథమును [illegible] అభిప్రాయము తెలుపుదును. [illegible] తెలుపుదును, గుణముల వల్ల జాతి సిద్ధాంతమును [illegible], [illegible] సంప్రదాయానుసారముగ [illegible] నుడివితిని. [illegible], వ్యాకరణ శిరోమణి, శేషాచార్యుడు, [illegible] ప్రతిపాదము, [illegible] నిజమే [illegible], పుట్టుకనుండి, గుణకర్మలుండిన, [illegible] సద్గుణను, [illegible], కేవల [illegible] మాత్రమున జాతి సిద్ధించునెడల, [illegible] నలుగురు నాలుగు జాతులుగా, [illegible] లోక [illegible] కాక జాతి నిర్ణయము కొఱకు [illegible] బాతిని [illegible]. [illegible] కొఱకు [illegible] ప్రయోజనము [illegible] సారముగా [illegible] పుట్టుక [illegible] గుణకర్మలు [illegible] జాతికి [illegible], ఉత్తమజాతి [illegible] లోక [illegible] మనుష్యుల [illegible] పశు పక్ష్యాదుల [illegible], ప్రసిద్ధము [illegible] శ్రుతిస్మృతి ఇతిహాసపురాణముల సామరస్యముగా వాదము [illegible]. ఈ విషయమును శ్రుతిస్మృతి పురాణేతిహాసముల [illegible] సిద్ధాంతము [illegible] సాధ్యము కాదు. [illegible] విషయము సిద్ధాంతములోనే కొన్ని శైవశ్రుతులు [illegible] అశైవ శ్రుతులు విరుద్ధముగా [illegible] శ్రీ మధ్వాచార్య స్వాములవారు, సిద్ధాంతము చేయుటకు సాధ్యము కాక శైవశ్రుతి [illegible] వ్యాస సూత్రముల [illegible] భాష్యములో, ప్రత్యాఖ్యానము చేసియున్నారు, శ్రీమద్రామానుజాచార్యులవారు, [illegible] విషయములగుటచే, సర్వ శ్రుతుల సామరస్య [illegible] ప్రత్యాఖ్యానము లేకుండా, విస్తరించి యున్నారు. [illegible] యీ వాదములో [illegible] ఆప [illegible] సూత్రముల ప్రక్షిప్తములని [illegible]. [illegible] తత్త్వ [illegible] మూలో [illegible]

శ్లో॥ [illegible] మహాబాహుమ్నాత్ర [illegible] తదుపాయ [illegible] విరమించి [illegible] విడిచి తత్త్వచింతలో [illegible] ప్రవేశించు [illegible] బహుశ్రద్ధ [illegible] సహించి [illegible] సమితిని [illegible]

శ్లో॥ [illegible] శాస్త్రైరూపితుడా [illegible] మతిమా [illegible] ధారయేదను [illegible] అనువటం సిద్ధాంత [illegible], ఈరీతి మతత్రయ భాష్యములకు [illegible] ప్రాచీన సంప్రదాయాను సారులకు [illegible] సిద్ధాంతము, ఇత [illegible] మాత్రము [illegible] సప్రణామ పూర్వకముగా విజ్ఞాపన చేయువాడ

శ్లో॥ [illegible] సర్వ [illegible] శ్రీమత్సరస్వతీగురు బహిరంగవిలేఖ [illegible] సందేశః॥

[illegible] కంఠీరవాచార్య

పొగాకు, దాని కృషి

శ్రీ [illegible] రంగారావు గారు

పొగాకు 'నికోటియానా' అను వృక్షవర్గము నకు చెందియున్నది. ఈ పేరు దీనికి చిరకాలము క్రిందట ప్రస్తుతము 'డొమునిగో' యని చెప్పబడు ద్వీపమునందలి జనులు పీల్చు పొగ యను పదము నుంచి వచ్చినది. పొగాకు దీని జన్మస్థానమెద్దియో యూహింప నశక్యమైనను పెక్కుమంది శాస్త్రవేత్తలు అమెరికా దేశము దీని స్వస్థానమని నిరూపించిరి. ఇప్పటికిని మెక్సికో దేశస్థులు యిద్దానిని వైభవ సాధనముగానే గాక ఎల్లరోగములను, క్షుత్పిపాసల దొలగించు సంజీవిగాను భావింతురు. సుమారు ౪౦౦ సం॥ క్రిందట క్రిస్టొఫర్ కొలంబస్ యను నాతడు, క్యూబా దేశపు రాజ్యవేత్తలు పర్యాయముగా పొగ పీల్చుచుండుట చూచెను.

ఇంగ్లాండు దేశమున పొగత్రాగుట యలవాటు వర్జీనియా నుంచి ౧౫౮౬ వ సం॥న క్యాప్టెన్ లేను వలన ప్రవేశపెట్టబడెను. లేను, సర్ వాల్టర్ రలె యను నాతనికి తనతో తెచ్చిన పొగాకు పొండములచే నలవాటుపరుప, అతడు అభిరుచిచెంది, తోడనే తన స్నేహితులకు దీనిని నేర్పసాగెను. ఇట్లు మున్నూరు వత్సర సం॥లలో యింగ్లాండు నుంచి, యీ యలవాటు ప్రపంచకమంతట వ్యాప్తిచెందెను. ప్రపంచమున ఆది చరిత్రకాలమందు జనులు తూర్పు ప్రపంచము నుంచి పడమరకు వ్యాపింపగా పొగాకు విత్తనము పడమటనుండి తూర్పునకు విరివిగా పాకెను. ఈ దేశమున, మైకము కలిగించు వస్తువులన్నిటియందు పొగాకు శరీరశక్తిని పాడుచేయునని, బహువిరసులను, పైత్యతత్వులకు దీనివలన విశేష నష్టము కలుగుచున్నదని సందేహము లేకయే చెప్పవచ్చును. కాని దీని నుంచి సామాన్య మనుజులకు సోమరులకు మంచి మంచి ఫలితము విశేషమైన సహాయ్యము యుపయోగము నిస్సందేహముగా కలుగుచున్నది. ఇయ్యది ఏమి దూరమైన విషయముగా ఎంచను భావింపబడి యుండలేదు. సుఖదాయకముగను, నిరుపద్రవముగను, సాధువుగను నుండుటచేసి శరీరారోగ్యమును చెడగొట్టకుండా సౌఖ్యమును చేకూర్చు వస్తువుగా నెల్లరోగుల పరిగణింపబడుచున్నది. అటుండుట యయ్యది పూర్తిగా సౌఖ్యసంజీవి యనికొను. అర్బన్ అను క్రైస్తవమతాధికారి టర్కీ సుల్తాన్, పర్షియా దేశపు షా అబ్బాసుషా, జహాంగీరు పాదుషా, సిక్కుగురువగు గోవింద సింగు, పొగత్రాగువారికి ప్రత్యేక శిక్షలను విధించి యుండిరి. ఈ యలవాటు నిర్మూలింప జేయుటకు యెట్టిట్టి గొప్ప ప్రయత్నములు చేయబడినట్లు తెలిసినను, పొగాకు కృషి ఎల్లదేశములయందును, అన్ని జాతుల వలనను విరివిగా సాగింపబడుచున్నది. రాను రాను ప్రపంచమందున్న జన సంఖ్యలో ద్విగుణ భాగమునకు పైగా యీ అలవాటు యెంతో విశేషముగా వ్యాపించియున్నారు చెప్పుటకున్నది. ప్రస్తుత ప్రపంచమున వర్తకమునకు తలిదండ్రి యీ పొగాకు దేశముల భాగ్యమునకు పట్టుకొమ్మయై, దీనవారి పాలిట కల్పవృక్షమై, ధనికుని స్వాంతమునకు శాంతముగా సౌఖ్యము నొసగుచు మంత్రకవచమై యున్నది.

హిందూ దేశమునకు యియ్యది ఎప్పుడు తేబడెనో సరిగా తెలియదు. కాని 'దారాషికోహ్' యందు ౧౫౦౫ సం॥ ప్రాంతమున పోర్చుగీసు వారివలన 'డెక్కన్' దేశమునకు తేబడినట్లు గాన్పించుచున్నది. ౧౬౦౫ సం॥న 'అసదుబేగు' బీజపూరునుంచి తెచ్చి, 'అక్బరు' పాదుషాకు నొసగించినట్లు తెలియుచున్నది.

ఎట్టి నేలయందును, పెరుగుటచేసి పొగాకును యీ నేల యుపయోగించునా, యీ నేల పనికిరావున్నా, యను సందేహము లేదు. ప్రపంచ వ్యాపార దృష్టి యందున్న దేశములలోను యియ్యది బహు మెండై యెట్టి స్థలభేదములను శీతోష్ణభేదములను, నిమ్నోన్నతములను, వివిధ వాతావరణములను స్వేచ్ఛగా, విరివిగా పెరుగును. అమెరికా దేశము తర్వాత పొగాకు పండించు దేశము ఈ హిందూదేశమయినప్పటికిని సరియయిన మొదటిరకము పొగాకును క్రమపద్ధతిని ఉత్పత్తిగావింపక పోవుట మిక్కిలి విచారకరమైనది. స్వదేశస్థులు ౧౯౨౧-౨౨ సం॥లలో వర్జీనియా మొదలగు దేశముల నుంచి యీ దేశమునకు [illegible] లక్షల రూపాయల విలువగల పొగాకు దిగుమతి చేయబడినదను సంగతి గ్రహించిన నిజముగా తీరని విచారము కల్గి తమ విచారణము చేయవలెను. ఇచ్చటనే పొగాకు యీ యాక్యతకు విరివిగా పెంపుపెరుగుచుండుట చేసి కృషి నకు [illegible], మంచి రకము పొగాకును పండించుటకును శాస్త్రపరిచయమును శిక్షణ గల్గియున్న గాని ప్రయోజనముండదు. విశేష సంగతులనేర్చి యుండ ప్రామాణికము అవకాశము లేకున్నను, ముఖ్యముగా [illegible] గమనించిన, ప్రయోజనము యగు కొన్ని విషయములు తెలుపుచున్నను.

ప్రపంచమున బలిష్ఠమగు నాటు [illegible] ను. దీని నాణ్యతకతను పరదేశపు రైతులు అంతగా గ్రహించుట లేదు. కావుననే నాటుమళ్లయందు తగ్గు శ్రద్ధ [illegible] మిక్కిలి యవసరము. మంచిపొగాకు విత్తులు నాటు మొక్కకు కావలసిన యాహారము బహుకొద్దిగా కలిగియుండుట పరిశోధింపబడిన విషయమే. నాటిన తోడనే మొలక యాహారమును భూమినుంచి గ్రహింపలేక పోవుచున్నది. కావున పొగాకు నాటు మళ్లు మిక్కిలి సారవంతముగా నుండుటయు భూమి మొలక ప్రారంభించి తిరిగి నాటుబడు వరకు కావలసిన మంచి యాహారమును గల్గి యుండుటయు గొప్ప యవసరము. స్వాభావికముగా పడిసిపోవు లేక యింకిపోవు మిశ్రమమగు ఇసుక నేలగాని, ఎర్రనేలగాని నాటుమళ్లకు సుప్రసిద్ధమైనది. అట్టి నేల సారవంతముగనుండి మొక్కకు కావలసిన ఆహారము [illegible] విశేషము [illegible] కలిగియుండవలెను. కాని, విత్తనపు మళ్లకు ఎన్నుకొను పశువుల ఎరువునందు యియ్యది అతి చిన్నదైన విత్తుల తాకి రోగ జనితమగు సూక్ష్మ పురుగులతోను నిండియుండును. సారవంతమైనంత వరకు మట్టియందు యెట్టి రోగములను పుట్టించు పురుగులను, పనికిరాని విత్తులను పూర్తిగా పోవునట్లు మడిని స్టెరలైజు (Steralise) చేయవలెను. [illegible] తరువాత కలిగినటువంటి మంచి సారవంతము కలుగచేయును. మరియు యియ్యది (Carbonate of potash) ను లేక బొగ్గు కారము కలిగియున్నది. విత్తనపు మళ్లను కంపతోను, కొన్న మోళ్లతోను, ఇతర తుక్కములతోను, కాల్చిన నేల [illegible] అంగుళముల లోతువరకు శుభ్రపడును. అట్లు అనుకూలపరచిన నేల తేలనూనె మెరగా యిరంకు కలిగి తేలికగా మారిపోవును. త్రవ్వుటకు ముందు కాల్చిన మట్టి, చల్లబడినగాని సారము కల్గించు పదార్థములను ప్రయోగించుటకు అనుకూలముగా నుండవు. ½ పౌను నైట్రేటు ఆఫ్ సోడా, ½ పౌను సల్ఫేట్ ఆఫ్ పొటాష్, ౧ పౌను సూపర్ ఫాస్ఫేటును, మిశ్రమము చేసిన యియ్యది చతురస్ర గజముల విత్తనముల మడికి యనుకూలమై బలము కలిగించు మంచి యెరువై యున్నది. అట్టి యెరువు వేసిన పిమ్మట మడిలోని మట్టితో కలిపి [illegible] తొక్కమూయ వలెను. అట్లు అనుకూలపడిన నేలయందు విత్తులు ఎప్పుడు దట్టముగా చల్లరాదు. మొలకలు మిక్కిలి క్రిక్కిరిసి యున్నవానిని పలచన చేయుట యవసరము. మొక్కలు బలముగను పుష్టియైన మొదళ్లు గల్గి యుండవలెను. కొన్ని సమయములలో మళ్లయందుండు నారు మొక్కలకు కావలసినంత ఎరువు కలిగి యుండక పోవుట తెలిసిన విషయమే. కారణమేమన క్రిమిబాధ్యము. మొక్కలకు కావలసిన యాహారము లేకపోవుటయు, చిక్కగా మొక్కలు బలహీనములు అయి యున్నవి. ఎప్పుడైతే మొక్కకు సరియైన యాహారము లేదని తోచిన యయ్యది ఎరువుపర్చుము కలిసి జబ్బుగా కావించును. ఇట్టిసమయ మొక్కలకు, నత్రజని కావలసియున్నది. అట్లు కావలసిన నత్రజని రెండు గ్యాలనుల నీటియందు ౧ పౌను నైట్రేట్ ఆఫ్ సోడాను చేర్చి తడుపుము చేసిన లభించును. నారుమళ్లు విశేషమైనటువంటి శ్రద్ధతో బాగు చేయబడి తయారీకని శుభ్రపరుపబడిన, పొగాకు నారును మంచిరకము నిచ్చును.

మంచి పొగాకు పెంచుటకు భూమి యెన్నదో మిక్కిలి నేలలైన చక్కగా యెరువుచే మెరుగడి పొయబడ కలిగిన సన్నని సరియైన యాకురూపము. అట్టి విరివిగా పెంచినయెడల నేలయందు తగురీతి కలిగి వృద్ధత్వము నూని సాగి కొన్ని నెలలు చెందు గుణములు లేక నిరర్థకము. ఇసుక, సరిమాలి, జనుపయోగమగు రుక్కగా నుండుటకు నైట్రోజన్ పొటాష్, ఫాస్ఫరిక్ ఆసిడ్ యిన్ను కలిసిన ఎరువును ప్రయోగించిన మొక్క విరివిగ ప్రశస్తమైన సమానరంగు కలిగినటువంటి మెత్తని ఆకు లభ్యమై, బరువుగలిగి, సారపూరితమైన యాకును ఉత్పత్తి చేయును.

పొగమొక్క విశేష యెరువులు కోరునది యగుటవలనను, మట్టి యొక్కయు ఆకు కొల్చుటయందున, రుచి యందును సమబాహుళ్యమునకు, రంగునకును, యిది ముదియనవేల, ఆకుమొక్క మంచి చవ్వరలకు మూలాధారమగుటచేని యీ మొక్కకు, ఎరువు విషయము ప్రత్యేకమన స్పష్టగా జాంచ వలసియున్నది. కొలదికాలములోనే పొగమొక్క యొక్క ఏ పోషణకు సహాయము, శృంగారమునకు గ్రహించవలసి యున్న కారణమున, నేల నుండి విశేష యాహారమును లాగి కొను. పురాతన కాలమునుండియు కల్పితయెరువులు లేనప్పుడు యిప్పటి, యావశ్యకత ననుసరించి క్రయ విక్రయములకు పొగాకు సాగుపడి చేయబడెడిది ఆ కాలమున సాధ్యము, నేలల స్వాభావిక బలముల ననుసరించియు. దొడ్డిపెంటల సాధారణపడియు అప్పుడప్పుడు ఆకు అలము కంప కొల్చుటవలన కలిగెడు బూడిద యెరువు ననుసరించియు నుండెడిది. దానికి తగునట్లు యిప్పటి వ్యాపారపు సరళి యిప్పటి వలెనుండలు తగహాలున లేదు గాక, యొక రకపు ఆకుతో సంతుష్టి గాంచెను. అనాడు మంచిదని చెప్పబడు ఆకు ఈనాటి కాలమునకు త్రిగ్గునున్నదని లానిచెప్పును. కోరినంత విరివిగాను, సమృద్ధిగాను దొడ్డిపెంట యీ దినములో లభ్యపడుటకు స్వాభావిక కారణముల ననుసరించ వీలులేదు. ఒకవేళ నూటికి, కోటికి సాధ్యపడినను దాని యుపయోగమున కోరిన సౌష్ఠవము యాకునకు వచ్చుటలేదు. గుణముల లోను, రకములోను, పరిమాణమునను, మొత్తమునను, యార్థిక యావశ్యకమునను, పొగాకు సేద్యమున గాన్పించు విశేష మెరవడికి ముఖ్యయాధార మైదియగ ప్రపంచక యనుభవమును గురించి చెప్పిన సహేతుకముగా మంచి సలహాలతో కల్పిత ఎరువుల నుపయోగించుటయే. కల్పిత ఎరువులు క్రమలేక తేలికగ యుపయోగించ వచ్చును కోరినట్టుల కావలసినపుడు సులభముగా లభ్యపడును ఇంక వాటి తగులుబాటులు స్వల్పము. కావుననే ఈ ఎరువులు యిప్పుడు ప్రపంచమున ఎక్కువ విరివిగాను మిగుల ప్రయోజనకారులుగాను వాడబడు చున్నవి. కాని యాయా భూముల తరహాల ననుసరించి ఎరువులు మారుచుండును. వాటి పరిమాణములు ఎక్కువగాను తగ్గుగాను నుండును. వారుపీకి నాటిన తరువాత, ఈ క్రింది ఎరువు మిశ్రమము చాల సారవంతములగును, బలమునిచ్చునదిగను, అన్ని విధముల ప్రయోజనకారిగాను, నీటిపారుగల వర్షమునకూల ప్రదేశముల మొక్కలకు వుపయోగించును.

సల్ఫేటు ఆఫ్ పొటాష్ ౧౫౦ పౌనులు, నికరమైన స్యూపర్ ఫాస్ఫేటు ౭౫ పౌనులు (Concentratede suprphoshhate) నైట్రేటు ఆఫ్ సోడా ౧౫౦ పౌనులు, ఒక ఎకరమునకు వేయవచ్చును.

సల్ఫేటు ఆఫ్ పొటాష్, సూపర్ ఫాస్ఫేటును నాటుటకు చేయుటకు పూర్వము అతగా నేల చదును చేయుటకు పూర్వము కలిపివేయవలెను నైట్రేటు ఆఫ్ సోడా ఆకుకొనాని, మొక్కకొనాని, తగలకుండా మొక్క నాటిన తరువాత జాగ్రత్తగా చేతితో జల్లవలెను. ఈ ఎరువులు, వ్యవసాయమునకు స్వల్పఖర్చుతో విశేష పంటనిచ్చి, మిక్కిలి లాభము చూపును. పంట హెచ్చయినను, తగ్గినను, మన్నుట, నాటుట, పంటయందు జాగ్రత్తవహించుట కృషికునికి, సమానముగుటచేసి ఎరువులు యాదాయాభివృద్ధి దాయకములగుటచేసి పడిన శ్రమకు తగినంతలు లాభము నొందును

(సమదర్శిని)

ఒక సోల్జరు దుండగము

అర్ధరాత్రివేళ "బీబీ" కావలయునని కోరుట

అలహాబాదు సమీపమునవున్న నేదోరి గ్రామమున ఒక సోల్జరు కాంపుచేయుచుండెను. అర్ధరాత్రివేళ ఆతడు పిస్తోలుతీసికొని గ్రామమున్ప్రవేశించి తనకొక బీబీని తెచ్చి ఇవ్వవలయునని గ్రామస్థులను బెదరించెను. గ్రామస్థులు పోలీసువారికి తెలియపరచిరి. పోలీసువారురాగానే సోల్జరు పిస్తోలు ప్రేల్చెను. ఇనువురికి గాయములుతగిలెను. పిమ్మట సోల్జరు పట్టువడెను. సోల్జరు ప్రస్తుతము లాక్ అప్ నందున్నాడు.

భారత్ ఇండస్ట్రియల్ కంపెనీ యొక్క ముఖ్యోద్దేశములు

ప్రాస్పెక్టస్

ఈ ప్రాస్పెక్టస్ యొక్క ప్రతి, హైదరాబాదు రాజ్యము జాయింటు స్టాకు కంపెనీల రిజిస్ట్రారుగారివద్ద దాఖలు చేయబడినది.

భారత్ ఇండస్ట్రియల్ కంపెనీ లిమిటెడ్

(హైదరాబాదు రాజ్యము యొక్క ౧౩౨౦ ఫసలి కంపెనీల ౪ చట్టము ననుసరించి రిజిస్టరు చేయబడినది.)

మూలధనము .... హాలి రు ౧౦,౦౦౦. ఒక్కొక్క భాగమునకు రు ౨౫ చొప్పున ౨౦౦౦ భాగములు (వాటాలుగా) విభజింపబడినవి ధనము చెల్లించవలసిన విధము.—

దరఖాస్తుతో భాగమునకు రు ౨ ల చొప్పున, భాగములు తీసికొనునపుడు భాగమునకు రు ౩ చొప్పున. మిగత మొత్తము ఒక్కొక్కసారి రు ౪ ల చొప్పున ౫ అయిదుసార్లు భాగములు తీసికొనినది మొదలు కొని ప్రతి మూడు నెలల కొకసారియైనను, లేక అవసరమైనచో ముందుగానైనను చెల్లించవలయును. అయినను భాగస్థులు మొత్తము ధనము చెల్లించి ఎప్పుడైనను భాగములు తీసికొనవచ్చును.

డైరక్టర్లు

౧ మిస్టర్. వామన రామచంద్రనాయకు, జాగీర్దారు హైదరాబాదు దక్కన్.

అధ్యక్షులు

౨. ,, కె. తాతాచార్యులు. బి ఏ. బి యల్, వకీలు సికింద్రాబాదు.

౩ డాక్టర్ ఎ. లతీఫ సయ్యద్ యం. బి సి హెచ్ బి (ఎడిన్) హైదరాబాదు.

౪. మిస్టర్ సి విజయరంగం ముదల్యార్ ఎస్. ఐ. ఇ (ఇండియా) రిటైర్డు ఇంజనీయర్, సికింద్రాబాదు.

ఆర్. కె. వాసుదేవ మొదల్యార్, రిటైర్డు ఇంజనీయర్, సికింద్రాబాదు.

౬ మిస్టర్ దండు వెంకయ్య, వర్తకులు, అండ్, కంట్రాక్టరులు. సికింద్రాబాదు

౭ ,, వై. అంజయ్య, బి ఏ. సికింద్రాబాదు ఎక్సుఅఫీషియో

బ్యాంకర్లు

ది. సెంట్రల్ బ్యాంకు. ఆఫ్ ఇండియా లిమిటెడ్. హైదరాబాదు, అండ్ సికింద్రాబాదు.

లీగల్ అడ్వైజర్

కె. తాతాచార్యులు, బి. ఏ. బి, యల్. సికింద్రాబాదు.

కార్యదర్శులు, మేనేజర్లు, ఏజంట్లు.

మెసర్స్ యాదగిర్ అండ్ కంపెనీ సికింద్రాబాదు.

● కంపెనీయొక్క రిజిస్టర్డు ఆఫీసు జాంబాగ్ రోడ్డు, హైదరాబాదు.

మహోన్నతవహించిన శ్రీ నిజాము రాజ్యము యొక్క వివిధ గ్రామములలో కొన్ని కేంద్రములను (సెంటర్లును) యేర్పరచి అచ్చట చేతితో నూలు వడుకు పరిశ్రమను, చేతినేతను పునరుద్ధరించుటకును, ముఖ్యముగా వ్యవసాయదారులకు తీరిక సమయములో పని కల్పించుటకును, మరియు సామాన్యముగా వేరేపని చేయకనుండు బీదలు మొదలగు వారికి కూడ పని కల్పించుటకు ప్రయత్నించుట.

గ్రామములలోను, పట్టణములలోను, తగుపని లభించనందున నిరుద్యోగులయి శ్రమనొందుచున్నట్టియు కరువు కాలమున బాధనొందుచున్నట్టియు నేతగాండ్రకు పని కల్పించివారిని వృద్ధికి తెచ్చుట.

కంపెనీ వారికి యుక్తమని తోచిన ఇతర పరిశ్రమలను (గృహపరిశ్రమలు కాని యితరములు గాని) వృద్ధిపొందింప ప్రోత్సాహమిచ్చుటయు, అట్టి పరిశ్రమలకు సంబంధించిన వస్త్రములను తయారు చేయించుట, అమ్ముట మరియు ఎగుమతిచేయుట

ఈ కంపెనీ యొక్క ముఖ్యోద్దేశములలో నొకటి కాకున్నను మిల్లు నూలుచే నేయబడిన నూలు, పట్టు, ఉన్ని వస్త్రములును, హిందూ దేశములోని మిల్లులచే తయారయిన వస్త్రములను అమ్ముటకు కూడ యీ కంపెనీ యొక్క యుద్దేశ్యములలో చేరియున్నది.

స్థానిక వృత్తాంతములు

మహారాజాగారు

మహారాజా కిషన్ ప్రసాద్ బహదూరు గారు ప్రతిదినము ప్రస్తుతము ౧౧ గంటలనుండి సాయంత్రము ౪½ వరకు తమ కచ్చేరి కాలముగా నేర్పాటు చేసినారు. ఈ కాలములో వివిధ శాఖాధ్యక్షులు తమతో మాట్లాడుటకు కాల మేర్పరచినారు.

కాలిన్సుగారు

బి. ఏ. కాలిన్సు పరిశ్రమ వ్యాపార శాఖాధ్యక్షులు గారు సోమవారము నాడు మోటారులో ఓరంగల్, కరీంనగర్, నల్లగొండ జిల్లాలలో దౌరా నిమిత్తము వెళ్లినారు. డిసెంబరు ౨౧ వరకు ఓరంగల్లులోను, ౨౨-౨౩ వ తేదీ నాడు కరీంనగరములోను నుందురు. ౨౩ వ తేదీన వర్ధంపేట చేరి రెండవ తేదీ వరకుందురు. ౩౧ నాడు సంగారెడ్డికి వెళ్లుదురు. జనవరి ౨వ తేది ఖమ్మంమెట్టున్ను ౩, ౪ తారీఖులలో నల్గొండలో నుందురు. ౫వ తేదీ హైదరాబాదుకు వాపసు వత్తురు.

కర్నల్ ట్రెంచ్ గారున్ను, మిస్టర్ స్ట్రాంగ గారున్ను పై మూడు జిల్లాలలో దౌరా చేయుదురని తెలియవచ్చుచున్నది.

ప్లేగు

శనివారము నాడు అఫ్జల్‌గంజి ప్లేగు తగిలెను. అందు ౧౧ గురు మరణించిరి.

కర్నల్ ట్రెంచ్ (పోలీసు అధ్యక్షులు) గారు కొత్వాలు వెంకటరామారెడ్డిగారును, మేజర్ అమీరు సుల్తాను గారును, యస్, యస్, రెడ్డిగారు కలిసి పట్టణములోని పోలీసు ఠాణాలను పరీక్షించిరి.

మహారాజా మహారాజుగారి యొక్క ప్రాకారము వెలిగించు గారి యిద్దరు బిడ్డల వివాహమునకు నెలకు ౨౦౦ రూపాయల ప్రకారము సెలవైనది.

మేజర్ ఖాజా మొయినుద్దీన్ హైదరాబాదు రాజ్యాధికారి మహాసభయందు శనివారము నాడు ఉపన్యసించిరి.


ఉస్మానియా విశ్వ విద్యాలయము యందు కొందరు సయ్యద్ హుసేన (విద్యార్థి) క్రొత్త కనిపెట్టిన శాస్త్రమునకు సర్కారు వారిచ్చినది ౧౦౦ రూపాయలు ఇనామిచ్చినారు.

దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్, కంపెనీ కార్యస్థానములో దొరుకును. కంపెనీకి సంబంధించిన యితర సంగతులుకూడ ఇచ్చట తెలిసికొనవచ్చును.

౧౨ వ డిసెంబరు సం. ౧౯౨౭

వివరములకు ఈ క్రిందిచిరునామాకు వ్రాసేది.

భారత ఇండస్ట్రియల్ కంపెని లిమిటెడు,
రిజిస్టర్డు ఆఫీసు, జాంబాగ్ రోడ్డు,
హైదరాబాదు. లేక,
యాదగిర్ అండ్ కంపెని,
పోస్టాఫీసు బజారు,
సికింద్రాబాదు (దక్కన్)



అఫ్గన్ పాదుషా

ఆఫ్గనిస్థానపు పాదుషాలైన అమీరు అమానుల్లా ఖానుగారు బొంబాయి నుండి ౧౭వ తేదీనాడు యూరోపు ప్రయాణార్థమై వెడలి పోయిరి. వారు మనదేశములో నుండిన యీనాలుగైదు దినములలోపలనే హైందవుల సంకటము నాకర్షింప గలిగిరి. ఇది వఱలో వారిని గుఱించి వినిన సంగతులు నిశ్చయమగుటయేకాక యిప్పుడు జనులు వారిలో నింకను సద్గుణముల జూచి యానందింప గలిగిరి.

వారి యుపన్యాసము లన్నింటిలో నొక్క విషయము మాత్రము తప్పక కనబడు చున్నది. అదిహిందూ మహమ్మదీయ ద్వేషములను గుఱించి. తప్పును ముల్లాల నమ్మరాదని వారు పలుమారు హెచ్చరించిరి. ఇస్లాము మతములో సహిష్ణుత యున్నదనియు, దానిని గలిగియుండుట ముసల్మానుల బాధ్యత యనియు, హిందూ ముసల్మానులు తగవులాటలను మానుకొన వలసినదనియు తమ ప్రతి యుపన్యాస మందును జెప్పుచు వచ్చిరి. హిందువులను కాఫిర్లని యుపన్యసించు దేశనాయకులను వీరికిని నెంతభేద మున్నదో కనుడు. ఇకనైన మతసేవకు లొక్క కూనీలు తగ్గునేమో చూడవలయును.

అమానుల్లా పాదుషాగారు ప్రజాప్రియుల నుట కింకొక నిదర్శనము బొంబాయిలో తమ దర్శనార్థము వచ్చిన ధనికులను జూచి బజారులలో నగుషలు సరిగా లేక తిరుగు బీదజనుల జూచియు తమ విచారమును వెలి బుచ్చి ఆబీదజనుల నుద్ధరింపుమని ధనికులను హెచ్చరించిరి.

అమీరుగారు మహాత్మా గాంధీ భార్య యగు శ్రీమతి కస్తూరీ బాయిగారిని పోయి సలాముచేసి యామెను దమ సన్నిధిన కూర్చున నియమించి చాల గౌరవించిరి. ఇక్కార్యము భారతీయుల నందఱి హృదయముల నొక్క మారుగా నాకర్షించినదైనను, వారికి మహాత్మా గాంధిగారి యందెంత గాఢమగు భక్తి యున్నదో వారికి ప్రజల తత్త్వము ననుసరించు చాతుర్యమెంత కలదో దీనివలన విశదమగును.

పాదుషాగారు సమాజకాలములో హిందూస్థాన స్వాతంత్ర్యమును గూర్చి ప్రార్థించుచు హిందూస్థాన ప్రజలను బానిసత్వము నుండి విముక్తి గలిగింపవలెనని గద్గదకంఠముతో బాష్పనయనులై ప్రార్థించిరి.

మౌలానా షౌకతలీగారు ప్రజల పక్షమున నూలును సమర్పించి "మాబీదజను లింతకన్న నెక్కుడిచ్చుటకు సమర్థులుకారు" అని కన్నీరు పెట్టుకొనగా పాదుషాగారును పశ్చాత్తప్తులై కన్నీరువిడిచిరట! రైతులను సర్వ విధముల బీడించి వారిని నాశనముచేయు నధిపతులు ప్రపంచ మందంతటను దోచుకుచు న్నారు. కాని ప్రజాదుస్స్థితిని గూర్చి—యందును నితర దేశ ప్రజల దుస్స్థితిని గూర్చి—విషాదమగ్నులగు రాజులిట్టి వారెందఱ నున్నారు!

స్వీయ దేశస్థులగు పఠానులీ ప్రభువును జూడఁబోగా నీప్రభువుతన గొప్పతనమును వదలి మలిన వస్త్రులైన యాబీదల నాలింగనము చేసికొనెనట. ఇట్టి గుణము లెన్నియోని యీ ప్రభువులో స్తోత్రపాత్రములై యుండుట భారతీయుల కందఱకును జాల సంతోషమును గలిగించినది.

ఆఫ్గనిస్థానము హిందూస్థానమును జయించ కోరుచున్నదనియు, ముసల్మానులు ఆఫ్గనిస్థానమునకు తోడ్పడి హిందూస్థానములో ముసల్మానుల సామ్రాజ్యమును స్థాపనజేయు దురనియు బెదరించు వాదములన్నియు అమానుల్లాగారి చర్యల చూచిన నిరాధారములని దోచక మానవు. ఇట్టి స్థితిలో బ్రిటిషు ప్రభుత్వమువారు సైన్యవ్యయమును నీహేతువుచే నైనను తగ్గించి భారతీయుల కితర లాభదాయకములగు విషయములందు వ్యయపఱచిన బాగుండును. కాని సైన్యశక్తిపై యాధారపడిన బ్రిటిషు ప్రభుత్వమువారి యభిప్రాయములో మార్పు కలిగించుట కింకను బహుకాలమట్టును.

భారత ఇండస్ట్రియల్ కంపెనీ లిమిటెడ్ హైదరాబాదు

పై కంపెనీ వారి నియమములను మేము చూచి యానందించితిమి. ఇందు ఖద్దరు యొక్క యభివృద్ధియే ప్రధాన విషయము కావున నీ విషయములో హైదరాబాదు రాష్ట్రపు ధనికులందఱును శ్రద్ధ తీసికొనుట మంచిది. స్వదేశీయ దభిరుచికల వారును దేశ పరిశ్రమలను వృద్ధికి తేవలయునని యభిలాష కల్గియున్న పై కంపెనీ వారియొక్క యుద్యమమునకు తోడ్పడ వలయును. ఈ కంపెనీ సంబంధములగు కొన్ని నియమములు వేరుచో ప్రకటింప బడినవి. పాఠకులు గమనింతురు గాక.



నల్లగొండ

(స్వకీయ విలేఖరి)

ఇచట తపాలాఫీసులో నొక తపాలా జవాను వి. పి. క్లార్కుగ పనిచేయుచున్న కాలమున నొక వీ. పీ. ద్రవ్యము దుర్వినియోగ పరచినను నేపమున బంట్రోతుపై మోపబడెను. పోస్టు మాస్టరు సస్పెండు చేయబడెను. కాని ఇటీవల నిర్దోషిత్వము తెలియుటచే సస్పెండు అర్డరు రద్దుపరచి, ఆయనను స్థలాంతరమునకు మాత్రము మార్చిరి. తపాలా జవాను కేసు నేటివరకు విచారణ యందుండెను. నేడు 11—8—87. ఆజవాను గూడ నిర్దోషియని తీర్మానింప బడినదని తెలిసినది. జవాను శృంఖలాబంధ విముక్తుడై యిప్పటి వఱకు తిరుగుచున్నాడు.

దోరేపల్లి, నల్లగొండ తాలూకా.

కోమటి యొకడు ఆదేయూరి యొక్క యువతిని బలాత్కారముగ వివాహమాడి నాడట. వధువు యొక్క తలిదండ్రులకీసంబంధము నచ్చవట్టున, వివాహ సమయమున గట్టిన మంగళసూత్రాదుల త్రెంచివేసిరి. ఈ విషయములో పోలీసులో రిపోర్టు చేయబడగా, నేడు (11—8—87) పోలీసువారు విచారణకై వెళ్లినారు

మహమ్మదుఖాను సుత్రీదారు, అప్పాపేట వెంకటమ్మ గారికి, పనులిచ్చినందున బ్రాహ్మణుడొకడు [illegible] బెదరించి పంచాయతీ పోలీసులకు రిపోర్టు చేయుటకు వారు కేసును కోర్టులో దాఖలు చేసి యుండిరి. [illegible] 8—8—87 నాడు కేసు [illegible]

ఆఫ్ఘన్ పాదుషా కస్తూరిబాయిని గౌరవించెను.

వివిధ విషయములు

బొంబాయి కార్పొరేషనువారి స్వాగతము

నేటి దినము మధ్యాహ్నము అమీరుగారు బొంబాయి కార్పొరేషనువారి స్వాగతము పొందిరి. కార్పొరేషనువారు ఈ క్రింది స్వాగత పత్రమును సమర్పించిరి — బొంబాయి ప్రజలు మీకు హార్దికముగ స్వాగత మొసగుచున్నారు. ప్రాచీన కాలముల నుండి భారత దేశమునకు ఆఫ్ఘనిస్థానమునకు సంబంధము కలదు. మీ రాజ్యమునందున్న భారతీయులకు మీరు అన్ని సౌకర్యముల నొసగుచు సంరక్షించుచున్నందులకు కృతజ్ఞత తెలుపుచున్నాము. భారత దేశమునకు ఆఫ్ఘనిస్థానమునకు సహజముగ కొన్ని సంబంధము లున్నందున ఈ రెండు దేశములవారి స్నేహ భావము మెండుచు అభివృద్ధి చెందుట గాక.”

స్వదేశీ వస్తువులపై అభిమానము

అమీరుగారు ఈక్రింది విధమున ప్రత్యుత్తర మొసగిరి — నేను భారత దేశమునకు వచ్చినది మొదలు మీరు నాకొసగిన గొప్ప స్వాగతమున కెంతయు కృతజ్ఞుడను. మీరు ప్రకటించిన ఉత్సాహమును ప్రేమను ఎన్నటికి మరువజాలను. మీరందరు మీ మతభేదములను మరచి ఐకమత్యముతో నుండవలెనని కోరుచున్నాను. మసీదులలో మహమ్మదీయులు, దేవాలయములందు హిందువులు ప్రార్థనలు సల్పుచు సఖ్యముతో కాలము గడుపవలెను. బొంబాయి గొప్ప పరిశ్రమలకు వ్యాపారమునకు ఉనికిపట్టైనది. దేశపు పరిశ్రమలను పోషించుట అవి ఎంతటివైనను చెడుగైనను వాటినే ఉపయోగించుట ప్రతివాని ధర్మము. ఆఫ్ఘనిస్థానమున ఈ సిద్ధాంతమునే నేను అవశ్యముగ గైకొనియున్నాను. వివిధ సంఘముల మధ్య విద్య అధికముగ వ్యాపించి అందరు మిత్రభావముతో మెలగుదురని నమ్ముచున్నాను.

ప్రజల సన్మానము

సాయంకాలము బొంబాయి యందలి మహమ్మదీయులు సెంట్రలు ఖిలాఫతు కమిటీవారు, ముస్లిం జాతీయ విశ్వ విద్యాలయమువారు ఆఫ్ఘనిస్థానపు అమీరుకు స్వాగత పత్రములను సమర్పించిరి. అందులో దేశమునందలి ప్రజలు సమావేశమైరి.

అమీరుగారి ప్రత్యుత్తరము

భారత సోదర మహమ్మదీయు లొసగిన ఈ ప్రేమ పూరితమగు స్వాగతమున కెంతయు కృతజ్ఞుడను. నా రాజ్యమున భారతీయులు పలువురున్నారు. వారు ఆఫ్ఘనులతో కలసి సోదర భావముతో జీవితము గడుపుచున్నారు. హిందువులు మహమ్మదీయులు సమానముగ నా రక్షణ ననుభవించుచు సోదరులవలె జీవించుచున్నారు. ఆఫ్ఘనిస్థానమున హిందూ ముస్లిం భేదములు లేవు. భారతీయు లెవ్వరైనను మా దేశమునకు రావచ్చును. సంపూర్ణ స్వాతంత్ర్యము సంపాదించి మీ దేశము అభివృద్ధి చెందుటకు విద్యయే సాధనము. ... [illegible]

అమీరుగారు కస్తూరిబాయి గాంధిగారిని గౌరవించుట

జనము ... [illegible] ... మీ దేశమునకు స్వాతంత్ర్యము సంకల్పించుకొనవలెనని కోరుచున్నాను. ఆఫ్ఘనిస్థానమున ఇదియే అవశ్యమును నేను ప్రజలు శక్తికొలది అనుసరించుచున్నారు. ప్రజలందరు సుఖముగ నుండవలెనని మనము కోరుచున్నాము. ఆదరణ సోదర భావముతో అందరిని విశాల హృదయముతో ధర్మ రీతిని పరమేశ్వరుడు మహమ్మదీయుల కొసగుగాక యని కోరుచున్నాను. మీ ముల్లాల మతోద్రేకమునకు లొంగిపోకూడదని కోరుచున్నాను. నేను ఆఫ్ఘనిస్థానమునకు సేవకుడను. నా జీవితమంతయు ఆఫ్ఘనిస్థానమునకు చేరినది. ఆఫ్ఘనిస్థానపు అభివృద్ధికై నా ప్రాణముల ధారపోసిన, నేను సంతసించెదను.

మాళ్వి సాహెబుగారు జాతీయ విశ్వ విద్యాలయ పక్షమున స్వాగత పత్రమును చదువుచుండ, మౌలానా మహమ్మదలీగారు శ్రీమతి కస్తూరిబాయి గాంధిగారిని వేదిక ముందుకు తీసికొని వచ్చిరి. వీరెవ్వరని అమీరుగారు మహమ్మదలీగారి నడిగిరి. మహాత్ముని భార్యయని మహమ్మదలీగారు తెలిపిరి. అంతట అమీరుగారు లేచి ప్రత్యేకముగ ఒకకుర్చీ తెప్పించి తన ప్రక్క నుంచుమని ఆమె శ్రీమతి కస్తూరిబాయి గారిని కూర్చుండ జేసిరి. అంతట అమీరుగారు లేచి టోపీ తీసి శిరము వంచి ఆమెకు స్వాగత మొసగి నమస్కరించెను. అల్లాహో అక్బరు అను ధ్వనులు సభయందంతటను చెలరేగెను. సభకు వచ్చియున్న శ్రీమతి సరోజినీ నాయుడు, బిసాంటు గార్లను అమీరుగారు గౌరవించిరి.

ఆఫ్ఘను అమీరుని పర్యటనము

ఆఫ్ఘను అమీరు నగరమునందంతయు తిరిగిరి. బొంబాయి యందలి పఠానులు ఆఫ్ఘను జెండాలతో ఆఫ్ఘను జాతీయ గీతములను పాడుచు అమీరును సందర్శించుటకై ప్రభుత్వ భవనమునకు వచ్చిరి. ప్రభుత్వభవనమున అమీరును చూచుటకు వీలులేదని అధికారులు తెలుపుటచే వీరందరు ఆఫ్ఘను కొన్సలు కార్యాలయము ముందు చేరియుండిరి. అచ్చటికి అమీరుగారు రాగానే వారికి గొప్పస్వాగత మొసగబడెను. కొందరు సంగీత వాయిద్యముల వాయించిరి. కొందరు స్వాగత తోపన్యాసముల చదివిరి. బొంబాయి పోలీసువారు వారిని పీడించుచున్నారని అమీరుకు పఠానులు విన్నవించుకొనిరి. పోలీసువారివృత్తి తన ప్రజలపై యుండుట తనకు విచారము కలుగ జేయుచున్నదని యు, పఠానులు తమ ప్రవర్తనను బట్టి కొనిన పోలీసువారి అధికారము యుండదనియు, అప్పటికిని పోలీసువారు పీడించినచో తన దౌత్యమును కలగజేసుకొని ఇండియా ప్రభుత్వముతో మాట్లాడెదననియు అమీరుగారు ప్రత్యుత్తరమొసగిరి.

మహాత్ముని ఉత్కళదేశ సంచారము

మహాత్ముడు ౧౨వ తేదీ సాయంకాలమున సంబల్‌పురు గనుల యందున్న శ్రీ లక్ష్మీనారాయణ ఉపన్యాసమునిచ్చెను. బహిరంగసభకు ఇరువదివేల మంది వచ్చియుండిరి.

సాక్షిగోపాలమునకు మహాత్ముడు ౧౨వ తేదీ సాయంకాలమునకే పోయెను. ౧౪వ తేదీని కలుబాడి మీదుగా ఖుర్దారోడ్డు వెళ్ళెను. అచ్చటి నుండి మోటారుబండిమీద భువనేశ్వరమునకు బోయెను.

౧౫వ తేదీ మధ్యాహ్నము కటకమునకు వచ్చెను. కటకమువద్ద ఉత్కళ చర్మకారసంఘము వారితో ఆశ్రమమునందలి ఖాదీ వ్యవహారములను గూర్చి మహాత్ముడు చర్చించెను. ౧౬వ తేదీని చంఘాపూర్ స్టేషను ఒక ఖాదీ కేంద్రస్థలమును జూచినతరువాత సాయంకాలమున కటకమునందు బహిరంగసభలో నుపన్యసించెను.

౧౭వ తేదీని గాంధిగారు జగతుసింగపూరునకు వెళ్ళి అచ్చట సహకారపద్ధతుల మీద జరుపబడుచున్న ఖాదీపరిశ్రమను జూచెను.

తరువాత ఉత్కళదేశ సంచారమును చాలించి మహాత్మగాంధిగారు ౨౦వ తేదీనాటికి మద్రాసునకు చేరెదరు.

భరతపూరు సంస్థానముగూర్చి విచారణ

భరతపూరు మహారాజాగారు ఇండియా ప్రభుత్వమువారు సూచించిన విచారణ నంగీకరించిరని యిప్పుడు విశదముగ తెలియుచున్నది. కొన్నిరోజుల నుండి వివిధ సంస్థానాధీశులు ఢిల్లీ వచ్చియున్నారు. ఈ విషయమున ప్రభుత్వమువారితో రాయబారములు జరుపుచున్నారు. పాటియాలా మహారాజాగారు బికనీరు నవనగరు అల్వారు మహారాజులకు విందొసగుచున్నారు. వీరు ప్రిన్సెసు ఛేంబరు (సంస్థానాధీశుల సంఘము) స్థాయిసంఘ సభ్యులు. ఈసందర్భమున కాశ్మీర మహారాజా గారుగూడ యిచ్చటికి రానున్నారు. భరతపూరు మహారాజాగారు విచారణ నంగీకరించుటకు నిన్ననే హఠాత్తుగ నిశ్చయించి ప్రభుత్వమువారికి తెలియజేసి వెంటనే తనరాష్ట్రమునకు బోయిరి.

భారత సంస్థానముల విచారణ సంఘము

సర్ హార్కోర్టు బట్లరుగారు అధ్యక్షులు

బ్రిటిషు సామ్రాజ్య ప్రభుత్వమునకును భారత దేశీయ సంస్థానములకును గల సంబంధమును గూర్చియు, ఆయా సంస్థానములతో బ్రిటిషువారు గావించిన సంధి షరతులు సనదులు సాంప్రదాయములు మున్నగువాని ననుసరించియున్న హక్కులగూర్చియు, సంస్థానములకు బ్రిటిషు ఇండియాకుగల ఆర్థిక సంబంధము గూర్చియు విచారించి యెక్కడ సంతృప్తికరముగ నుండలేదో అట్టి భాగముల మార్పులు జేసికొనుట అవసరమని తోచినచో తగిన సిఫారసులు జేయుటకై ఒక విచారణ సంఘమును నియమింప స్టేటు సెక్రటరీగారు నిశ్చయించిరి.

కన్యాబెరులో అగ్నిప్రమాదము

హానిస్ సెయింటు చార్లెసు తీగెలబండి ... పిల్లలతో చనిపోయిరి. ఒక కొలనులో దారికేసు ౧౦ మంది మృతినొందిరి. పొరుగు పట్టణములో జరిగిన అగ్ని బండ్లను పిల్లలు నడుపుచుండగా పెట్రోలు అంటుకొనెను. పిల్లలు పరుగెత్తుచు వారిలో వారు ఒకరినొకరు త్రోసుకొనిరి. ఈ భయమున గొందరు సంవత్సరములవా రూపు తెలియకుండ కాలిపోయిరి.

మద్రాసువార్తలు

(మా ప్రత్యేక ప్రతినిధి)

కాంగ్రెసు నగరము

ఎగ్మూరు స్పర్ టాంకుసందు కాంగ్రెసు నగరము కలదు. ప్రతినిధుల బసలు తయారైయినవి. పెండాలు ఖాదీతో గాక కొబ్బరి కమ్మలతో వేయబడినది, ఇవిచాల రమణీయముగ నున్నది. డిసెంబరు ౧౫ం తేదినుండి కాంగ్రెసు సన్నాహసంఘ కార్యాలయము, ఇండియా బ్యాంకు, తంతికార్యాలయము, తపాలా ములున్నగునవి కాంగ్రెసు నగరమునకు మార్చబడినవి ప్రేక్షకులసంఖ్య అప్పుడే లెక్కకు మించిపోవుచున్నది. కాంగ్రెసు నగరమునందలి ప్రదర్శనము చూచువారలకిప్పుడే రమణీయముగ నున్నది. ఇతర ఏర్పాట్లు జరుగుచున్నవి. ప్రతినిధుల బసలున్న ప్రదేశము బజారులకు దేశీయుల నాయకుల పేర్లు పెట్టబడినవి. ఆర్ట్స్ట్రీటు, గోపురముట్రీటు మున్నగునవి.

సభలు

డిసెంబరు ౨౩న తేది కాంగ్రెసు కార్యనిర్వాహకసభ, అఖిలభారత ప్రతినిధి మహాసభ, జరుగును. మహాత్మాగాంధీగారు ఖాదీ ప్రదర్శనము ఇదేతేది తెరచెదరు. డిసెంబరు ౨౪తేది కాంగ్రెసు విషయ నిర్ణయసభ జరుగును. యస్. సి. బోసుగారు జాతీయ పతాకమును యెగరవేయుదురు. ౨౫ తేది అఖిలభారత సాంఘిక మహాసభయు, గోఖ్లే హాలునందు డాక్టరు మూంజీగారి యాజమాన్యమున అ. భా. యువజన మహాసభయు, జరుగును. ౨౬న తేది మ్యాపియాంతే బయనాదు గారి మహాసభయు, వెల్లింగ్టన్ సినిమా భవనమున ముస్లిం విద్యా మహాసభయు గోఖ్లే హాలులో స్వదేశ సంస్థానముల పౌరుల మహాసభయు, కాంగ్రెసుకు మహాసభయు ఖిలాఫతు మహాసభయు, ప్రారంభమగును. కాంగ్రెసు వారమున గ్రంథాలయసభకూడ జరుగును.

పీపుల్ పార్కు

ఇది మద్రాసు నగరమునందు పశ్చిమదశను గలదు. దీనిలో పుష్పోద్యానవనములో నున్నట్లు అన్ని వినోదముల జరుగుచున్నవి. ప్రత్యేకముగ డిసంబరు నెల నాదమున ప్రతి సంవత్సరము ప్రదర్శనము జరుగును. ఇప్పుడు ప్రదర్శనము డిసంబరు ౨౫ తేది ప్రారంభమై జనవరి ౧౦ తేదివరకుండును. ఇందు చిత్రవిచిత్ర వస్తువులు, ఆటలు, మున్నగునవి ప్రదర్శింపబడును. లోపల పోవుటకు నాలుగణాలుండి ద ౨ అణాల టికెటుండును. లోపల ప్రదర్శనము ఆటలు వినోదములు, చూచుటకు ప్రత్యేక టికెట్లుండును.

నాటకములు

ఇప్పుడు కన్నయ్య కంపెనీవారి "అలాదాను రామానుస సేథిము" అను నాటకము జరుగుచున్నది. దీనితో పాటు కాంగ్రెసు వారమున "దశావతారములు" ప్రదర్శించెదమనుచున్నారు. నిజ సందర్భ

---

౩౩ గురు పనిహోటలురసగు ౨౦ మంది కన్పించుటలేదనియు మొత్తము ౧౫౦ మంది పిల్లలు చనిపోయిరనియు ఈసంవత్సరము ఇది తయలుకుతెలిసిన మూడవసారియనియు తెలుపుచున్నారు.

౧౩ ఏండ్ల బాలిక ధన్యముతో మాడవ ఆంటిస్సు ఎక్కి ఎవరికిని పిల్లలను బయటచేసెను. మండుచున్న పడకగదిలో నాల్గవసారిపోయి, అగ్నిజ్వాలలో తగుల్కొని మరణించెను.

ములు తెలియవు, ముఖ్యముగ అది ప్రూఫపనిగిన సాల్పకము. తమిళ భాషలో శైలిన చిలువ ప్రబంధము సిసరిలు చూడదగినవి. ఇంతియుకాక తెలుగులో ఆ సుమ్మాశ సుమముహారుకూడ రానున్నారు

వాతావరణము

హైద్రాబాదులో చలియున్నను ఇచట ఫాల్గుణమాసమువలె నున్నది. కనుక కాంగ్రెసుకు వచ్చువారు చలికి భయపడ నవసరము లేదు. వేసవి కాలపు దుస్తులు వెంట నుంచుకొన వలయును

నాయకులు

దేశీయ నాయకులందరు డిసెంబరు ౨౨ తేదివరకు ఇచటికి చేరెదరు.

రక్షక శాఖ

రక్షకశాఖవారు కాంగ్రెసు వారముకొరకు ప్రత్యేకముగ భటులను పిలిపించియున్నారు. ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినవి. కాంగ్రెసు నగరమునందలి ప్రదర్శనము నేటినుండి ప్రేక్షకుల టికెటు లేకుండ పోవుటకు అపివేసినారు. పలుద్వారముల వద్ద రక్షకశాఖాభటులు కాపలాగాయుచు జనసమ్మర్దము లేకుండ చేయుచున్నారు.

రైల్వే స్టేషన్

సౌత్ ఇండియన్ రైల్వేవారు "కాంగ్రెసు నగరము" వద్ద ఫ్లాగు స్టేషన్ ఏర్పాటు చేసియున్నారు. బండ్లు నిలుచుచున్నవి.

ప్రచారక నివేదిక

నిజామాబాదు

(కేంద్రసంఘ ప్రచారకుడు)

శ్రీయుత లోకేగారి లక్ష్మణ శర్మ

ఈయూరు నిజాం రాష్ట్రములోనిదే అయినను, చాలవరకు జనసంఖ్య ఇతరుల కైయున్నది. అనగా (౧౫౦౦౦) లలో సగముకంటె నెక్కుడు మంది మహారాష్ట్రులును, మార్వాడీ దేశస్థులును గలరు. ఉన్నత విద్య నభ్యసించిన వారును, ఆంధ్రాభిమానులును, మొదటికే లేరన వచ్చును.

పాఠశాల

ఈ యూరి జనసంఖ్యనుబట్టి చూడ, మిడిల్ స్కూలుకంటె యెక్కువ విద్య గఱపబడుట లేదని తెలుపుటకు సిగ్గగుచున్నది. నాగరిక రాష్ట్రములలో ప్రతి తాలూకాయందును, ప్రతి గ్రామమునందును, హైస్కూల్లుండగ, జిల్లాయగు పెలువబడు, నిజామాబాదువంటి గొప్ప పట్టణములో, కనీసము యొక హైస్కూలయిన నుండకపోవుట బాధాకరము!

శ్రీ నిజామియా సరస్వతీ విద్యాలయము

సుమారు నాలుగేండ్లనుండి, ఈ పాఠశాల నడచుచున్నది, మిడిల్ స్కూలు వరకు విద్య గఱపబడుచున్నది. పాఠశాల కేవలము విద్యార్థుల జీతముల పైననే యాధారపడి యున్నదేకాని గ్రామమునందలి, శ్రీమంతులెవ్వరు, నేమియైన సాయము చేయుట లేదట. సర్కారువారిని సాయము కోరగా, సర్కారి పాఠశాల యనుచిత్తగ్ర, శ్రీవేలు సాతకాలు, అనవసరముగాయు, మహాత్ముముదేశ హాలసుబసన్మ నిరాకరించిరట కేవలము దేశభిమానముల, స్వార్థ త్యాగములవలనే తృప్తి జెంది, పాఠశాలలో అధ్యయనము నిర్వహించుచున్న మ॥ రా॥ రాజేశ్వర రావుగారు సుబ్బారావు గారు మొదలగువారు ప్రశంసనీయులు. మహారాష్ట్రులంటి స్వార్థత్యాగ బుద్ధి మనకెన్నడు వచ్చునో తెలియదు.

శ్రీ నిజాం హితచింతక వాచనాలయము

అనుపేర నొక మహారాష్ట్ర గ్రంథాలయము, అత్యుత్తమ స్థితియందు గలదు. దీనికి చందాదారులు, పదుగురుండినను, సుస్వంత జీతమునుండి దాని వ్యయములను భరింతురు, అభిమానులు కలరు. మనలోనో, చాలవరకు, గ్రంథాలయములన మనకేమి బాధయనునారో!

శ్రీ ఆంధ్రజన సంఘ గ్రంథాలయము

దీనిని మ॥ రా॥ తిరువేంగళం నాయుడుగారు, టి. కె. భాగయ్యగారు, ఎస్. ఎన్. శర్మ మొదలగువారు స్థాపించిరి. పైవారి తర్వాదిలా యనుటకాలన, గ్రంథాలయ కార్యనిర్వాహకులీయందు శ్రద్ధ లేకను, చందాల నిచ్చుట మానుకొనిరి. గ్రంథాలయము నకనక సరిముగా లేనందులకు, స్థాయాముల నంటగట్టవలయునని, కార్యనిర్వాహకులగు మ॥ రా॥ టి. డి. జోషీగారును, మల్లార్జునగారును, గ్రంథాలయ సంబంధమైన వస్తువులను తమ యింట్లలో భద్రముగా దాచియుంచిరి. గ్రంథాలయ మింస్థితికి వచ్చుటకు, కారణము, కేవలము ఉద్యోగస్థుల పైననే యాధారపడి యుండుటయనియు, పౌరుల కేమి శ్రద్ధ మభిమానము లేకుండుట యనియు నలవచ్చు మన్నారు, మ॥ రా॥ నర్సింగారావుగారు, విఠల రెడ్డి, రంగారెడ్డిగారు మొదలగువారు తలచిన దీనిని పునరుద్ధరించుట, యొక లెక్కలోనిపని కాదు. బి. రామిరెడ్డిగారు, ప్రయత్నించు చున్నట్లు తెలిసినది. ఆంధ్రులమని చెప్పదగు ఆంధ్రభాష పట్లాదరణ కలిగియుండమటు, చాలా యవమానకరము! క్రొత్తగా గ్రంథాలయము, స్థాపించుట యటుండ, సుమారు రెండువందల ఇంగ్లీషు గ్రంథములు, మూడువందల తెలుగు గ్రంథములు, ఫర్నిచరు మొదలగు సామానులుగల దానిని పునరుద్ధరించు శక్తి గలవారెవరును లేరా! పట్టించుకొందురు, స్వార్థపరులతోను, అనాంధ్రులతోను నిండియున్నదా?

ధర్మశాలలు, అన్నసత్రములు

స్టేషనునకు సమీపమున నొక ధర్మశాల, మార్వాడీలు గలదు. గ్రామమునందు రాములవారి సత్రము గలదు. దీనయందు, బ్రాహ్మణులకు భోజన సదుపాయములు కూడ చేయబడును. బ్రాహ్మణులు వేల బాటసారులచే సత్రము కిటకిట లాడుచుండును.

మ॥ రా॥ నర్సాగౌడగారు వేల జనమునకు అన్నవస్త్రములు దానము చేయుచుందురు. వారి కీటు ఎప్పుడు చూచినను దీనుల నిండియుండును

గుడివారినము నంతసాగును నిత్యము మొదలయిన పశుపక్షులు అన్నిరకములకై నిచ్చురు

ఆండవకై కట్టబడిన మొస్లములు జీవద్యాత్మమై చూడతగినది సుమారు విశాలమైన ధర్మశాలలు ఎట్టి స్థానములు ప్రతి పక్షుల దీనము ఏర్పాటులు గలవు

"మహబూబ్ గంజ్" మధ్యనొక (Clock tower) గంటల స్తంభము చాల దూరము వరకు కనిపించుచుండును

జీవితసమస్యలు

వానిని నెదుర్కొను రీతులు

డా॥ ఫెన్నెలీగారి యుపన్యాసము

ఇంగ్లండునందలి, మనస్తత్త్వశాస్త్ర పరిశోధక సంఘమున కిటీవలను అధ్యక్షులుగ నుండిన డాక్టరు పి. ఫెన్నెలీగారు మంగళవారము సాయంత్రము నాంకలే హాలునందు నుపన్యసించుచు, మానవజీవిత సమస్యలగురించియు, వానిని ఎదుర్కొని పరిష్కరించుటకు మనస్తత్త్వశాస్త్రము గన్పరచు మార్గములగురించియు ప్రసంగించిరి. ఈ సభకు పురుషులుమాత్రమే రానీయబడిరి.

పిల్లల పెంచుట

మానవజీవితమున గతకును బాల్యదశయే పునాదియనియు అందుచే, బాలురను పెంచుటలో చాల జాగ్రత్తగ నుండవలెననియు ఫెన్నెలీగారు మొదట నుడివిరి. పిల్లలను ఎక్కువ గారాబముగా పెంచరాదు. అటుల గారాబముగా పెంచబడిన బాలురు, పెద్దయినతర్వాత జీవితసమస్యలను ధైర్యముగ నెదుర్కొని పరిష్కరించుకొనుటకు చాల అలసులై యుందురు. పిల్లలను పూర్తిగా నిర్లక్ష్యమొనర్చు తల్లిదండ్రులవలెనె అతిగారాబమును గన్పరచు తల్లిదండ్రులుగూడ తమపిల్లలకు చాల అపకారము నొనర్చినవారగుచున్నారు. తాము స్వయముగా ప్రారంభించి స్వశక్తిచే నిర్వహించుకొనుటకు బాలుర కవకాశముల నొసగవలెను. అటులగానిచో వారిలో స్వయంసహాయ్య స్వభావము స్వతంత్రశక్తి నశించిపోవును. బాలురు భావితరములవారి ప్రతినిధులు. తల్లిదండ్రులు గతించిపోవుచున్న తరములకు సంబంధించినవారు. ప్రాతతరములవారు తమ యభిప్రాయములను క్రొత్తతరములవారిపై బలవంతముగ జొప్పింపరాదు.

ప్రతివ్యక్తియొక్క మనస్స్వభావము బాల్యదశయందే నిశ్చితమగును. ఇది పరిస్థితులపైగూడ కొంతవర కాధారపడియుండును. కొందరువ్యక్తులు దుర్మార్గులగుటకు ప్రపంచము కారణముగాదు. ఆదుర్మార్గత్వము, అతని బాల్యమున గృహమందే అలవరుపబడెను. శిశువును భగవత్ప్రసాదముగ పరిగణింపవలెను. అతనడుగు ప్రశ్నల కన్నిటికిని యథార్థముగ ప్రత్యుత్తరముల నొసగవలెను. బాల్యదశయందు బాలుర స్వతంత్రశక్తిని నిరోధింపనిచో, తదనంతర జీవితమందు దైన్యముగాని అనారోగ్యముగాని అసౌఖ్యముగాని ఉండదీలదు

తల్లిదండ్రుల ఆజ్ఞ శిరసా వహింపవలెనా?

బాలురు తల్లిదండ్రుల ఆజ్ఞల నుల్లంఘించిన [illegible] చిరకాలమునుండి [illegible] విశ్వసించి [illegible] మన స్తత్త్వశాస్త్రము దీనినంగీకరించదు. తల్లిదండ్రులు చెప్పినందుకు మాత్రమే ప్రత్యేకముగా [illegible] భుజములు దీర్చుకొన నవసరములేదు. వారి తల్లిదండ్రులుగూడ [illegible] పెద్దవారైరి. తల్లిదండ్రి పెద్దలను పెంచుటలో తమ [illegible] గావించినదానికి [illegible] మనుష్యులకు ముందుగా [illegible] తల్లిదండ్రుల స్వార్థపరత్వము వలన [illegible] సంభవించెను. [illegible] తాము పెద్దవారైన తర్వాత తమ శిశువులను పోషించి పెంచుట వలన తమ ఋణమును తీర్చుకొనవలెను గాని, తల్లిదండ్రుల ఉత్తరువులను శిరసావహించుటవలన గాదు. సృష్టినియమమదిగాదు. పశుపక్ష్యాదులయందుగూడ ఇట్టిసత్యమే గనుపించుచుండును. అటుచేయవలెను ఇటుచేయవలెను అని నిరంతరముగా తల్లిదండ్రులు చెవినిల్లుకట్టుకొని బోధించుచుండుట వలన పిల్లలెప్పుడును ప్రపంచమెటుల అవమానించుచుండునో అను భయముతోడనే, ప్రవర్తించెదరుగాని ఆత్మవిశ్వాసముతో ప్రవర్తింపరు. తమలోనుండు మనస్సాక్షియు, సత్యదేవతయు ఎటుల బోధించునో అటులగావించు శక్తి నొసగు తరిఫీదునే బాలుర కొసగవలెనుగాని ఇతరుల యభిప్రాయములకు వెరచి నడచుకొనునట్లు నొనర్పరాదు.

మనుష్యులలో ఇంతమంది మలబద్ధకముతోడను, అజీర్తిరోగము బాధపడుచుండుటకు కారణమేమి? ప్రపంచమునెడల వారలవలంబించు దృక్పథమే ఇందుకు కారణము. శరీరమునందలి ప్రతికంపనమును, తత్త్వమును, మనస్సునందలి భావప్రకోపమును బట్టి పనిచేయుచుండును. మనిషికి వేర్వేరు వస్తువులయందు గల ఇష్టాయిష్టములు చిన్నతనమునందే యేర్పడును. అయిష్టము యిష్టములకు జీవిత వ్యాపారములయందు గలుగు సంఘట్టన విఘట్టనముల వలన సంభవించు భావప్రకోపము వలన శరీరావయవములయందు మాంద్యమును, తీవ్రతయు నేర్పడుచుండును. యువకులలో కొందరకు నత్తి యుండును. బాల్యమునందు చాల గారాబముగ పెరుగుట ఇందుకు కారణము. అట్టి బాలురు ముఖమునందు గనిపించు వికృతాకారము చిన్నతనమున ఇతరుల సంతృప్తి పరచుటకు తాము స్వయముగా వికారపు రూపమును తెచ్చిపెట్టుకొనుటచే గలిగిన ఫలితము. ఇట్టివారు ముఖమును శాంతముగ నిర్వికారముగ నుంచుకొని నోరు తెరచి దృఢముగా మాటలాడుటకు ప్రయత్నించినయెడల కొలదికాలములోనే నత్తి మానును. ఇది శరీరశాస్త్రజ్ఞులు చెప్పవలెను. మనస్తత్త్వశాస్త్రజ్ఞులు చెప్పు ఉపాయము వేరు. శిశువునకు తాను చేసిన నేరము విమర్శించుకొని వారి వంగీకరించు ఆలోచనల నిశ్చితాదర్శనమును సరిచేయుకొనుటకు ప్రయత్నించినయెడల నత్తి తొలగిపోవును.

ఈ బాలుర పెంపకములో తల్లిదండ్రులు గమనింపవలసిన ముఖ్యవిషయము మరియొకటి గలదు. బాలుర కెప్పుడును అసత్యము చెప్పరాదు. ఏకొకప్పుడు వారు చాల చిక్కు ప్రశ్నల నడిగెదరు. ఆప్రశ్నల తప్పించుకొనుటకు ప్రయత్నింపకుడు. యథార్థమేదియో దానినంతను సులభగ్రాహ్యముగ తెలియజెప్పవలెను. నిజము చెప్పినయెడల పిల్లలు మిమ్ముగ్గూర్చి ప్రేమించెదరు. అసత్యము చెప్పినయెడల ఆచిరకాలములోనే వారి ప్రేమపూర్ణగౌరవమును పోగొట్టుకొనెదరు.

ఆపన్యాసకులు పిమ్మట స్త్రీపురుష విభేదమును బాధపడుచుండు విధమును గురించియు వివరించిరి. ప్రతి బాలుడును దృఢముగ ప్రవర్తన నేర్పరచుకొనుటకు అవకాశమీయవలెనని హెచ్చరించిరి. అనేక విషయ పరిజ్ఞానము, జీవితమున చాల ఉపయోగకరమగునను విషయము నిజమే. కాని దృఢమగు సత్ప్రవర్తన లేనిది ఎవరును గొప్పవారు గాజాలరు. నిష్కాపట్యము, ఋజుప్రవర్తన, ధైర్యము, కృతనిశ్చయము మొదలగునవి గొప్పతనమునకు లక్షణములు. అతను తన శక్తిపై తానాధారపడి, తన వ్యక్తిత్వమును నిలువబెట్టుకొనవలెను. „స్వాతంత్ర్యము లేక మరణము" ఇదియే మనస్తత్త్వశాస్త్రముయొక్క ఆదర్శము. అనగా రాజకీయ స్వాతంత్ర్యముగాదు. పై వాక్యము నుద్దేశించినది వ్యక్తిస్వాతంత్ర్యమును గురించి శిశువును పరిపోషించిన యెడల, సుందరమగు భగవంతుని సృష్టి నిర్మాణమును విచ్ఛిన్నమొనర్చిన వారమగుచున్నాము.

(అనువాదము)

మహాసాగరములో నీటివసతి

మహాసాగరము నీటితో తడపుటకును గొప్ప సరస్సును కట్టించుటకును ఈజిప్టు ప్రభుత్వమువారు ఏర్పాటు చేయుచున్నారట.

కావలెను

ఇద్దరు కన్యకలు, ఈ కన్యకలు విద్యావతులై రజస్వలలై యుండవలెను, వీరి తల్లిదండ్రులు ఆర్య సమాజములో గాని బ్రహ్మ సమాజములో గాని చేరిన బ్రహ్మణులైనను వైశ్యులైనను బాధకము లేదు.

రెండవది సామాన్య బ్రహ్మసమాజములో చేరని తదితర సంఘములలోనున్న బాల్య వితంతువులైనను కావలెను. అయితే ఈ కన్యకలుమాత్రము రజస్వలలై విద్యావతులై యుండవలయును.

వరులు వైశ్యులు, ఇందులో నొకరు బి. ఏ. చదువుకొని బ్రిటిషు ఇలాకాలో పోలీసు ఇన్స్పెక్టరుగా నున్నారు. వీరి జీతము ప్రస్తుతము 125 రూప్యములు. వీరి వయస్సు ప్రస్తుతము 30 ది సంవత్సరములు మరియొకరు, మద్రాసులో, బి. ఏ. క్లాసుయందు సీనియరుగ నున్నవారు. వీరి బంధువులలో చాలామంది ప్లీడరుగను, ఉద్యోగస్థులుగ నున్నవారు.

ఇంకను విషయముపై యుక్తిక ప్రత్యుత్తరములు పంపగోరువారు ఈ క్రింది చిరునామాకు వ్రాయ గోరుచున్నాడను.

ఆడ్రెసు
జి, యం., మనోహరరావుగారు
C/o. గోలకొండ పత్రికాధిపతి
ట్రూపుబజారు
హైదరాబాదు (దక్కను)

గంగావతి తాలూకాలో

౧౯ హిందువులు మునల్మానులైరి

సయ్యదుగౌసు వకీలుగారు రాయచూరు జిల్లాలోని గంగావతీ తాలూకానుండి యీ ప్రకారము రహ్బారెదక్కన్‌లో ౧౩. బహ్మన్ నాడు వ్రాయుచున్నారు —

"గంగావతీ తాలూకాలో రాయచూరికి సమీపములో నేటికి ౨౦ సంవత్సరముల క్రిందట కొన్ని హిందూ కుటుంబములు ఇస్లాము మతమును స్వీకరించి గౌరవస్థులైరి. వీరు విద్య, ధనము లేనందువలన నామకార్థపు మునల్మానులుగా నుండిరి. ఇప్పుడు దేవుని యనుగ్రహము వలనను, గంగావతీ మున్సిఫ్‌గారగు మౌల్వీ మహమ్మదు అబ్దుల్‌రహీము గారి శ్రద్ధవలనను ఈ మునల్మానులై యుండిన గ్రామములో [దీనిపేరు ఇస్లాముపూరు అని నామకరణము చేసియుండిరి.] ఒక మతపాఠశాల నేర్పాటయినది. ఇందు ౭౫ బాలుర బాలికలును చదువుచున్నారు. ఈ పాఠశాల యొక్క బోధవలనను, పై మున్సిఫ్‌గారి యేర్పాటుల వలనను ఇచ్చటి ఇస్లామీ మతవ్యాపక సూచన కనబడినది. కావుననే ౧౯ గురు హిందువులు [౧౬ పురుషులు, 3 స్త్రీలు] బహామన్ ౫వ తేదీ శుక్రవారమునాడు పై మౌల్వీ గారిద్వారా ఇస్లాము మత స్వీకారము చేసిరి. ఈ సంతోష కారణముచే పై మున్సిఫ్‌గారు ఈ [క్రొత్త] నౌ ముస్లిములకు విందొసగి వారితో గూడ భుజించి ఇస్లాము మతము యొక్క సర్వసామ్యతను ఋజువు పఱచిరి. గ్రామములోని గౌరవస్థులీ సంతోష భరితమైన జల్సాచేయుటవలన విందు చాలా బాగుండెను. ఈ గుంపునకు దేవుడు కరుణతో సౌఖ్యమొసగు గాక.

తథాస్తు.

ఈ ౧౯ గురి ఇస్లామీ పేరు లిట్లు పెట్టబడెను.

1 అబ్దుల్లా
2 అబ్దుర్రజాక్
3 అబ్దుల్‌ఖాదర్
4 అబ్దుల్‌ఖాలిక్
5 అబ్దుల్‌హమీద్
6 అబ్దుల్‌సత్తార్
7 మహమ్మదుహుసేన్
8 గులాంజిలానీ
9 గులాం మహమ్మదు
10 గులాం మొహియుద్దీన్
11 గులాంహుసేన్
12 గులాం అలీ
13 జమీలాబీ [స్త్రీ]
14 హమీదాబీ
15 రాజబీ

వేపూరు

మా గ్రామము కల్వకుర్తి (తాలూకా) గ్రామముకు సుమారు ౬ మైళ్ళ దూరమున నుండును. ఇది యంత పెద్ద గ్రామము కాదు. ఇచ్చట సుమారు ౧౫౦ గృహములు గలవు. మా గ్రామపు మాలిపటేలు గారగు శ్రీ బాలయ్య గారికి కొంత పలుకుబడి గల దగుటచే వీరికెదురాడు వారు లేరని చెప్పవచ్చును.

మా గ్రామములో కొందరు యుత్సాహవంతు లగు యువకులు భజన సమాజము స్థాపించి ప్రతి సాయంకాలము భక్తియుక్తముగా భజన సలుపుచుండిరి. వీరిలో వీరు ధనము ప్రోగుచేసికొని తెనుగు, సుజాత మొదలగు పత్రికలు తెప్పించుచున్నారు. దాను దాను వీరు గ్రంథాలయము స్థాపింప నుద్యుక్తులగుచుండిరి. మా మాలీపటేలు గారి కిది యసహ్యముగా దోచెను. అందుచేతనవారు గ్రామవాసు లందరు విజ్ఞానవంతులైన తనస్వేచ్ఛకు భంగము కలుగునని దిగులొంది సమాజ స్థాపకులపై లేనిపోని నిందల మోపి, ఇకమీద భజన సలిపిన మద్దెల, తాళములు పగుల గొట్టింతునని భయపెట్టి వారి యుద్యమమునకు తిలోదకము లిప్పించిరి. గ్రామమును చక్కని పద్ధతులపై పాలించుటకు నియోగింపబడిన యీ పోలీసు పట్టము వారు తమ వ్యక్తి ధర్మముల యావల ద్రోసి చెప్పరాని దుష్కార్యములు సలుపుచున్న విషయము దేశీయ నాయకులు గమనించి ప్రజలను యీయన బాధనుండి రక్షింతురు గాక!

జి. అనంతరామ శర్మ.

సులోచనములు.

మన దేహమునకు సుకరమే అలంకారవస్తువేది ఈ సంగతి మీరెప్పుడైన యోచించిరా: అట్టి ముఖ్య వస్తువుకు ఏమాత్రము దోషమునకు రాగమైన గొంతుక తమకు యెక్కు కలుగు ఆగమే గదా

అవి మీరెప్పుడైన హేతు భూతమా ఆలోచించిరా? అట్టి కన్నులకు వచ్చెటి రోగములు దీనము చూర్ణరము సందిరము బల్ల అతిరోగము పోవును పోటు పసు కోరుట మొదలగు రోగములను నివారించు మందు యేది? ఈ రోగములు దూరముచేయు చరక సంహితలో చెప్పిన శాస్త్రోక్త ప్రకారము సులోచనములు మా పద్ధతుల ప్రకారముతో తయారగును

రావస్ సులోచనములు కంపెనీ,

జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

హైదరాబాదు

బజారు ధరలు

వేలూరి లింగయ్య అండ్ సన్సు
వర్తకులు, కమిషన్ ఏజెంట్లు
ఉస్మానుగంజు హైదరాబాదు దక్కను

ధరలన్నియు హాలీసిక్కా.
పల్లా — ౧౬౦ సేర్ల తూకము
సేరు—౮౦ తులములు.

(మార్గశిర బ॥ ౧౨)	ధరలు
పెద్దకందిపప్పు	రూ॥ ౨౯ ౦ ౦
చిన్నకందిపప్పు కొత్తవి	౨౫ ౮ ౦
సానకరాంబియ్యము	౨౩ ౦ ౦
కొళపి కోడిబియ్యము	౨౫ ౦ ౦
యిలాయితి పలుసు పెద్దవి	౨౬ ౦ ౦
జీకుసన్న బియ్యము పాతవి	౨౮ ౦ ౦
గవుడబియ్యము కొత్తవి	౨౧ ౦ ౦
పినోడిబియ్యము	౩౦ ౦ ౦
అరకొటుబియ్యము	౨౨ ౦ ౦
రామసాగరాలు పాతవి	౨౪ ౪ ౦
సన్నమిరిచి కొత్తవి	౪౦ ౦ ౦
లంకపప్పు	౧౮ ౮ ౦
మినుములు కొత్తవి	౧౪ ౮ ౦
శనగలు	౨౧ ౦ ౦
లంకలు	౧౫ ౮ ౦
యర్రగోధుమలు తెలంగి	౨౪ ౦ ౦
శరబతిగోధుమలు	౨౪ ౦ ౦
బన్సీగోధుమలు మంచివి	౨౯ ౦ ౦
మక్కగోధుమలు	౨౨ ౮ ౦
జలాలియగోధుమలు	౨౩ ౦ ౦
పచ్చజొన్నలు	౧౦ ౦ ౦
ఉల్లిగడ్డ	౮ ౦ ౦
నువ్వులు తెల్లవి	౩౨ ౦ ౦
పెసలుపల్లవి పచ్చవి కొత్తవి	౧౬ వరకు
గడ్డినువ్వులు	౦ ౦ ౦
తెల్లపులువలు	౧౩ ౦ ౦
నల్లపులువలు	౨౨ ౦ ౦
పసుపు	౩౯ ౦ ౦
బెల్లము కొత్తవి	౨౬ ౦ ౦
కందులు	౨౦ ౦ ౦
అలసందలు	౧౪ ౮ ౦
చింతపండు కొత్తవి	౨౯ ౦ ౦
కుసుములు	౯ ౦ ౦
పొంగళ్లు తె ౧౬	౩ ౧౨ ౦
అమిరా తె ౧౨	౫ ౪ ౦
ధనియాలు తె ౧౬	౮ ౧౨ ౦
మంచినూనె తె ౧౨	౬ ౧౨ ౦
ఎల్లిగడ్డ తె ౧౨	౪ ౪ ౦
నెయ్యి నెం ౧ తె ౪౦	౬౦ ౦ ౦
నెయ్యి నెం ౨ తె ౪౦	౫౦ ౦ ౦
అల్లం తె ౧౨	౦ ౦ ౦
వెండి తు ౧౦౦	౫౦ ౦ ౦
బంగారము తులం ౧	౨౬ ౦ ౦
సావరిను ఒకటి	౨౩ ౧౨ ౦
నోటు	౧౦౪ ౧౩ ౦
హుండీ	౧౧౬ ౧౦ ౦

శ్రీ గౌరీశంకరమప్ప అండు కో

మా వద్ద [illegible] అన్ని రకముల పుస్తకములును, జ్యోతిష, వైద్య, నాటక, ఇంగ్లీషు [illegible] పుస్తకములను అమ్మబడును. [illegible] పత్రికలకు వ్రాయుడు. రెడ్డిరాణి సిద్ధమగుచున్నది. 1928 సంవత్సరపు పంచాంగము దొరుకును. వివరములకు వ్రాయుడు

ఆంధ్ర బుక్కు డిపో,

పోస్టు, కోటీ, పెద్దగడియారము దగ్గర
హైదరాబాదు దక్కను.

ఉపయోగించుడు

"ఇండియాస్ కంపెనీ"

[illegible] వారిచే తయారు చేయబడిన [illegible] అన్ని రకముల [illegible] తెప్పించుకొనుటకు వ్రాయుడు.

ఏజంట్ — [illegible] మా శ్రీ
[illegible] సికింద్రాబాదు (దక్కను)

సిద్ధముగా ఉన్నది!!! చెట్లు!

మా [illegible] గల విత్తనములు [illegible] చెట్లు [illegible] తెలుగు లిస్టుగాను అడిగిన వారికి పంపబడును.

మేనేజర్,

"ఇంటరునేషనల్ సీడ్ కంపెని"

లాల్‌బాగు పోస్టాఫీసు,
బెంగుళూరు సిటి
అని వ్రాయవలెను.

క్రొత్త కుంకుమ [illegible]

మా వద్ద [illegible] గల [illegible] [illegible] సిద్ధముగా నున్నవి. మాకు ప్రతి [illegible] వారు [illegible] చేసి పంపగలరు.

గోలకొండ ముద్రాక్షరశాల,
ట్రూపుబజారు, హైదరాబాదు (దక్కను)

కావలెను

"[illegible]" మొదటి సం|| ౧-౨ సంచికలు, [illegible] సంవత్సరపు మొదటి సంపుటపు ౬ సంచికలు, [illegible] సం|| [illegible] సంచికలు అమ్మకోరువారు క్రింది విలాసమున [illegible] ఉత్తర ప్రత్యుత్తరము జరుపగలరు.


శ్రీ
C/o గోలకొండ పత్రిక
హైదరాబాదు దక్కను.

ప్రభుత్వావసరములు పూర్తిజేయును.

ప్రపంచమునందన్ని సంస్థలును డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లను వపయోగించును. జమైకాలోని కింగ్స్టనునందును, బొంబాయినందును, దక్షిణాఫ్రికాలోని కేపుటౌననందును. తపాల శాఖ వారును ఆస్ట్రేలియానందలి ఇతర ప్రభుత్వ శాఖలును ఈ బండ్లను వాడెదరని చెప్పిన తక్కువయే.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజనకారియని మీకే తేటపడును. అందఱును ఇతర రకముల బండ్లకన్న డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మేలైనవనియును, తక్కువ వ్యయమునకే పనియు, వేల చెప్పెదరు.

ఇతర వివరములు కోరువారును, ధరలు తెలుసుకొనువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును.



Meets Government Specifications

Hundreds of public institutions throughout the world employ Dodge Brothers Commercial Cars. The Post Offices at Kingston, Jamaica; at Bombay, India; at Capetown, South Africa; and several government departments in Australia—to mention only a few.

Deep, heavy channel frames, reinforced all-[illegible] springs, ample body dimensions, the prodigal use of fine alloy steels and drop forgings—all tell a story of exceptional efficiency. All tell why Dodge Brothers Commercial Cars render better and more economical service than most light trucks of much larger *rated* capacity.

Dodge Brothers Screen Commercial Car . . . .
Dodge Brothers Touring Car . . . . .
Graham Brothers 1-Ton Chassis . . . .
Graham Brothers 1½-Ton Chassis . . . .
Delivered

బొంబాయి సైకలు ఏజెన్సీ

అండు మోటారు లిమిటెడ్.

౧౨౨, ౧౨౩, జేమ్సుస్ట్రీటు
సికింద్రాబాదు (దక్కన్.)

టెలిగ్రాం:— మోటర్ స్టర్సు. టెలిఫోను నం. ౨౧౨.

DODGE. BROTHERS COMMERCIAL CARS

G No N 45 REG No 1 218

గోలకొండ పత్రిక
ట్రూప్‌బజారు హైదరాబాదు దక్కన్
సంవత్సరము చందా రు ౭ ౦ ౦
అర్ధసంవత్సరము „ , ౩-౧-౨
విడి పత్రిక ౦-౧-౮

STAMP

Printed and Published by K. Balakrishna Reddy at the Golconda Press, Troop Bazaar, Hyderabad Dn.